పాఠశాలలో నాణ్యతా ప్రమాణాలు పెంపొందించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

మాట్లాడుతున్న డీఈవో ఎస్ సత్యనారాయణ

ఖమ్మం రూరల్, మే 21: పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వ్యత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని డీఈవో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అనేక మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్, పలువురు ట్రైనర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలను సోదరభావంతో జరుపుకోవాలి

ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

మాట్లాడుతున్న ఏసీపీ రమణమూర్తి

మామిళ్లగూడెం, మే 21: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదరభావంతో జరుపుకోవాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు. సీపీ సునీల్‌దత్ ఆదేశాల మేరకు బక్రీద్, హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఉండేందుకు, శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు బుధవారం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో ఖమ్మం వన్‌టౌన్‌లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి తమ సహకారం అందిస్తామని తెలిపారు. సీఐ కరుణాకర్, ఎస్ఐ మౌలానా పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కు డీజీపీ ప్రశంస

ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ సంజీవ్

కూసుమంచి, మే 21: మండలంలోని కూసుమంచి సీఐ సంజీవ్ అంటేనే ఎంతటి క్లిష్టమైన కేసును సైతం ఎంతో చాకచక్యంతో వ్యవహరించి సకాలంలో బాధితులకు న్యాయం చేయడం ఆయన నైజం. కూసుమంచి సీఐగా బాధ్యతలు చేపట్టిన తరువాత కూసుమంచి సర్కిల్‌లో జరిగిన చోరీల మిస్టరీలను ఛేదించడంతో పాటు, దాదాపు దొంగతనాలను పూర్తిగా ఆరికట్టడంలో అయన తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును తక్కువ సమయంలో కేసును ఛేదించారు. దీంతో సీఐ సంజీవ్‌కు గతంలో జిల్లా పోలీస్ అధికారులు ప్రశంసలు అందజేశారు. తాజాగా బుధవారం సాయంత్రం డీజీపీ డాక్టర్ జితేందర్ సైతం సీఐ సంజీవ్‌కు అభినందనలు తెలిపారు. డీజీపీ కార్యాలయంలో సీఐ సంజీవ్, నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ యం నాగరాజుకు డీజీపీ ప్రశాంసాపత్రాలు అందజేశారు.

టీజీఆర్జేసీలో 'త్రివేణి' విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మం అర్బన్, మే 21:ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు టీజీఆర్జేసీలో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. షాహిస్తా 117 మార్కులతో రాష్ట్రస్థాయి 26వ ర్యాంక్, దీప్తి 114 మార్కులతో 43వ ర్యాంక్, హామ్సిక 111 మార్కులతో 44వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి – త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, స్వప్న, ముస్తాఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు అభినందించారు.

టీఎస్ఆర్‌జేసీ సెట్‌లో రాణించిన మాటూరు విద్యార్థులు

మధిర, మే 21: టీఎస్ఆర్‌జేసీ ఎంట్రెన్స్ ఫలితాల్లో మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీరాముల ఉపేంద్ర 89 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 499 ర్యాంక్, దోనెపూడి కావ్య 88 మార్కులతో 484 ర్యాంక్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి బుధవారం తెలిపారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, మే 21: ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించిన ఆయన.. 57వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జ్జీవన్‌రాంకాలనీల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కాలినడకన వెళ్తూ ఆ ప్రాంతాల్లో శానిటేషన్, తాగునీరు, విద్యుత్ స్తంభాలు, సైడ్ కాలువలు, రోడ్లు తదతర అంశాలను పరిశీలించారు. ఖాళీ స్థలాలను పరిశీలించి చెత్త పేరుకుని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాల్లో నిలిచిన మురుగు నీటిని చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. వికాలంగుల కాలనీలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. స్థానిక పిల్లలకు విద్యాబోధనకు చర్యలు తీసుకోవాలన్నారు. డీఈవో సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, స్థానిక కార్పొరేటర్ రఫీదాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వైరాటౌన్ : ఆడపిల్ల తల్లిని సన్మానిస్తున్న కలెక్టర్

ఖమ్మం రూరల్ : మాఇంటి మణిదీపం కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి, సీడీపీవో

ఆడపిల్ల భారం కాదు.. ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని భావించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో గుత్తా అనూషా–వెంకటరామారావు దంపతులకు మార్చి10న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి వచ్చిన కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన ఉప్పుల ఆకాశ్–కమల దంపతులను, తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో బంజరాయి అంగన్‌వాడీ కేంద్రంలో తుమ్మ సునీత, సైదులు దంపతులకు, పెనుబల్లి మండలంలోని తుమ్మలపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో సీ.హెచ్.అరుణకుమారి, ప్రవీణ్‌కుమార్‌కు, వేంసూరు మండలంలోని అడసర్లపాడులో వల్లెబోయిన రేవతి, శ్రీహరి దంపతులకు పాప పుట్టడంతో వారికి, మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో చింతల సైదులు, కోకిక దంపతులకు, బోనకల్లు మండలంలోని తూటికుంట్ల గ్రామంలో కంచర్ల ఉమాదేవి, కిరణ్ దంపతులను అధికారులు సన్మానించి స్వీట్ బాక్స్, పండ్లు అందజేశారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఆడపిల్ల తల్లి దండ్రులైన రాచమళ్ల శైలజ – మధు దంపతులను మండల ప్రత్యేకాధికారి సన్మానించారు.

– నమస్తే నెట్‌వర్క్

అన్నదాతలు తొందరపడొద్దు.. సరిపడా పత్తి విత్తనాలు

కొణిజర్ల : ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న డీఏవో

ఎర్రుపాలెం : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ విజయచంద్ర

కొణిజర్ల, మే 21: వానాకాలం సీజన్‌కు జిల్లాకు సరిపడా పత్తి విత్తనాలు ఉన్నాయని, రైతులు తొందర పడాల్సిన అవసరం లేదని డీఏవో పుల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని తనికెళ్ల రైతు వేదికలో బుధవారం జరిగిన వైరా డివిజన్ స్థాయి డీలర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తన చట్టానికి లోబడి విత్తనాలు రైతులకు అమ్మాలని, అతిక్రమిస్తే పీడీ యాక్ట్ ప్రకారం కేసులు పెడతామని హెచ్చరించారు. రైతు పూర్తి అడ్రస్, ఫోన్‌నెంబర్, విత్తనాల వివరాలు లాట్‌నెంబర్, తయారీ తేదీ ముగింపు తేదీ తప్పకుండా రాయాలన్నారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ అమ్మినా వారిపై విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల డీలర్స్‌కు పీఓఎస్ మిషన్స్‌ను డీఏవో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వాసవిరాణి, వైరా ఏడీఏ కరుణశ్రీ, వైరా డివిజన్ ఏవో బాలాజీ, నరసింహారావు, అశోక్, మంజుఖాన్, టెక్నికల్ ఏవోలు అనిల్‌కుమార్, పవన్, ప్రత్యూష పాల్గొన్నారు.

బోనకల్లు, మే 21: విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు జాగ్రత్తలను తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపికలో జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా డబ్బు అడ్వాన్స్‌గా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే తెలియజేయాలని కోరారు.

ముదిగొండ, మే 21: రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ఏవో వేణు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్ ఉన్న వారు మాత్రమే విత్తనాలు విక్రయిచాలనీ, లేకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి వద్దకు వెళ్లి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. బిల్లులపై డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

ఎర్రుపాలెం, మే 21: రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మండలంలోని మీనవోలు రైతువేదికలో విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎర్రుపాలెం ఏవో బీ.సాయిశివ, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

తిరుమలాయపాలెం, మే 21: మండలంలోని కొక్కిరేణి గ్రామంలో బుధవారం చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్, ఎస్ఐ. కూచుపూడి జగదీష్ చేతులమీదుగా 11 కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బృందం సభ్యులు ఘంటా భీమయ్య, మాచర్ల కొండల్‌రావు, కనకం ఆది, కొండ సందీప్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త రుక్మిణీదేవి

మధిర, మే 21: మున్సిపాలిటీలోని మడుపల్లి రైతువేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శాస్త్రవేత్త రుక్మిణీదేవి మాట్లాడుతూ.. నూనె గింజలు, అపరాలు పెంచడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. మండల వ్యవసాయాధికారి సాయిదీక్షిత్ మాట్లాడుతూ.. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో అమృత, మడుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో కురిసిన అకాల వర్షం

కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

రఘునాథపాలెం, మే 21: ఖమ్మం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో కాంటాలకు సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. కేంద్రాల్లో కాంటాల ఆలస్యమవుతుండగా.. అకాల వర్షాలు అన్నదాతలను మరింత కుంగదీస్తున్నాయి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కాంటా వేయకపోవడం రైతులకు శాపంగా మారుతోంది. సన్నాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందనే ఆశతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ముద్దవుతోంది. ఇటీవలి వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసిపోగా.. మళ్లీ ఆరబెట్టుకొని కాంటాలకు సిద్ధమవుతున్న క్రమంలో బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కురిసిన ఆకాల వర్షం రైతులకు కడగండ్లను మిగిల్చింది. దాన్యం తడిసిపోవడంతో మరోమారు ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోందని రైతులు వాపోతున్నారు. దాన్యం సేకరణకు అవసరమైన గన్నీ సంచులు, ఆర కోర టార్పాలిన్లు సరిపడా రైతులకు అందించకపోవడంతోనే అనుకోని వర్షాలకు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోతున్నదని అన్నదాతలు వేదన చెందుతున్నారు. అనేక మంది రైతులు టార్పాలిన్లను ప్రైవేటుగా కిరాయికి తెచ్చుకుని ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. అయినా అకాల వర్షాలు అన్నదాతల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. కొద్దిరోజులుగా తీవ్రమైన ఎండలకు అల్లాడిన ప్రజలు బుధవారం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు కాస్త ఉపశమనం పొందారు.

కమలమ్మ మృతికి నివాళి

కొణిజర్ల, మే 21: మడల పరిధిలోని తీగలబంజర మాజీ సర్పంచ్ కొలిపాక కమలమ్మ(70) అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పోట్ల శ్రీనివాసరావు, పలు పార్టీల నాయకులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

మండల స్థాయి టాపర్‌కు నగదు పురస్కారం

మధిర, మే 21: పది పరీక్షలో మధిర మండల స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండలంలోని ఎంపీపీఎస్ గర్ల్స్ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కే.బీ.శంకర్రాజు సౌజన్యంతో నగదు బహుమతితో పాటు, షీల్డ్‌లు అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ మార్కులు రావడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. సీపీఎస్ స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డేవిడ్‌రాజు, ఎంపీపీఎస్ గర్ల్స్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న ఎంఈవో

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాజీ ఎమ్మెల్యే కందాల పర్యటన

ఖమ్మం రూరల్, మే 21: పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్‌తో కలిసి ఆయన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సత్యనారాయణపురం, గుర్రాలపాడు, పడమటితండ, మంగళగూడెం, కస్నాతండ, రెడ్డిపల్లి, నాయుడుపేట గ్రామాల్లో పలు వివాహాలకు హాజరైన నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పలువురు సీనియర్ నాయకులను కందాల పరామర్శించారు. కార్యక్రమంలో గూడ సంజీవరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, అక్కినపల్లి వెంకన్న, వెంపటి ఉపేందర్, మేకల ఉదయ్ తదితరులున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

రెండు ఇసుక లారీలు సీజ్

పెనుబల్లి, మే 21: ఆంధ్రా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పెనుబల్లి మండలం లంకాసాగర్‌లో పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఆంధ్రా సరిహద్దు ప్రాంతం నుంచి ప్రతినిత్యం పెనుబల్లి మండలంలోకి అక్రమంగా ఇసుక లారీలను తరలిస్తుండడంతో నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు రెండు లారీలను పట్టుకున్నారు. పట్టుబడ్డ ఇసుక లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలి

పెనుబల్లి, మే 21: ఎస్సీ, బీసీలపై ఫారెస్టు అధికారులు జరుపుతున్న దాడులను వెంటనే ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బీసీ వర్గాల సంబంధించిన వెనుకవడిన వారు 25 సంవత్సరాల నుంచి పోడు సాగు చేసుకుంటున్నారని, వారిపై ఫారెస్టు అధికారులు దాడులు జరుపుతున్నారని, తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

వైరా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

వైరాటౌన్, మే 21: నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ నంద్యాల నర్సింహారావు ఆధ్వర్యంలో వైరా మున్సిపల్ పరిధలో కమిటీనీ బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాసరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, వైరా మున్సిపాలిటీ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.

స్వేచ్ఛా మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

రఘునాథపాలెం, మే 21: స్వేచ్ఛా మండల సమాఖ్య జనరల్ బాడీ సమావేశం సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ మేరకు సమాఖ్య నూతన బైలా ప్రకారం నాయకత్వంలో మార్పుల నిమిత్తం ఎన్నికలకు నిర్వహించారు. డీపీఎం హరికృష్ణ, ఏపీఎం కేవీ సుబ్బారావు, సీసీల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో భాగంగా మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎం.ఉపేంద్రమ్మ, కార్యదర్శిగా ఎల్.చిట్టి, కోశాధికారిగా టీ.శారదలను ఎన్నుకున్నారు. సీసీలు జ్యోతి, భిక్షమయ్య, వెంకటేశ్వరరావు, రాజేశ్వరి పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

మధిర, మే 21: పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణీ 108 అంబులెన్స్‌లో ప్రసవించిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన స్రవంతికి బుధవారం ఉదయం పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు ఆమెను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఖమ్మం వెళ్లాలని సూచించడంతో 108లో ఖమ్మం వెళ్తుండగా బోనకల్లు సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రామయ్య, పైలెట్ మణికుమార్ ఆశావర్కర్ సహాయంతో ఆమెకు డెలివరీ చేశారు. స్రవంతి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో 108 సిబ్బందిని కుటుంబసభ్యులు అభినందించారు.

చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

మామిళ్లగూడెం, మే 21: పురుగుమందు తాగి చికిత్స పొందుతూ హోంగార్డు మృతిచెందిన ఘటన ఖమ్మం నగరంలో బుధవారం చోటుచేసుకుంది. ఖమ్మం త్రీటౌన్ సీఐ మోహన్‌బాబు కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామానికి చెందిన సత్తూరి అశోక్ (37) ఖమ్మంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం అతను స్థానిక సారథినగర్‌కు వెళ్లే దారిలోని వంత్తెన వద్ద పురుగుమందు తాగాడు. బంధువులు గమనించి అతడిని ముందుగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం అనంతరం హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. అశోక్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదని, ఘటనపై రాత్రి వరకు ఫిర్యాదు అందలేదని సీఐ తెలిపారు.

చోరీ సొమ్ము రికవరీ

వైరాటౌన్, మే 21: వైరాలోని సుందరయ్యనగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగలు ఫిబ్రవరి 22వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని చల్లేకిరే పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్కడ కూడా చోరీకి పాల్పడ్డారు. వైరా సీఐ నునావత్ సాగర్ ఆధ్వర్యంలో నిందితులను పట్టుకొని కోర్టుకి అప్పగించారు. వారి వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకొని కర్ణాటక పోలీసులకు అప్పగించారు.

భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి

మామిళగూడెం, మే 21: ప్రమాదశావత్తూ భవనం పైనుంచి కిందపడిన భవన నిర్మాణ కార్మికుడు చికిత్సపొందుతూ మృతిచెందిన ఘటనపై ఖమ్మం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. సీఐ మోహన్‌బాబు కథనం ప్రకారం.. తల్లాడ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన వేల్పుల చిన్నప్ప (60) తన కుంటుంబంతో ఖమ్మం నగరంలోని సంభానినగర్‌లో నివాసం ఉంటున్నాడు. సెంట్రింగ్ పని చేసే అతడు.. రంగనాయకులగుట్ట వద్ద మే 7న నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి దిగుతూ ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. మంగళవారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దర వివాహితులైన కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

సత్తుపల్లిటౌన్, మే 21: ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న ఖమ్మంలో జరిగే కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తాళ్లమడ గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. అయినంపూడి సనందన్‌రావు, బెజవాడ లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, రాజేష్, కొరసా వెంకమ్మ, తడికమల్ల నాగమ్మ, సూరిటి కృష్ణవేణి, సిరికొండ నాగేశ్వరరావు, నాగళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

కొణిజర్ల, మే 21: ఉపాధి కూలీలకు పెండింగ్ బి